తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
01 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 292
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




## టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

- ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి
- డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై31 టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్‌ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని

➤ మిగతా 2వ పేజిలో..

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

**తీవ్రంగా ఖండించిన భారత్**

న్యూఢిల్లీ,జూలై31 పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం

➤ మిగతా 2వ పేజిలో..

## ఓరుగల్లు పోరు కెరటం.. పెద్ది

- బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేపట్టినా సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సక్సెస్
- విశ్వరూప సభ, తెలంగాణ మహాగర్జన ప్రపంచ రాజకీయ చరిత్రలో కీలకం
- కేసీఆర్ ఆంతరంగికుల్లో ఒకడిగా పేరు


వరంగల్,జూలై31(తరంగాలు ప్రతినిధి) ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఏ కార్యక్రమాన్ని తలపెట్టినా ఇక్కడి నుంచే మొదలయ్యేది. ఉద్యమాల పరంగా చైతన్యవంతమైన ప్రాంతంగా స్థిరపడిపోవడం, ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు, ప్రొఫెసర్ బుర్రా రాములు సహా అనేక మంది భిన్నపార్శ్వాలు, విభిన్న అభిప్రాయాలు గల వారెంతో మంది ఉన్నా తెలంగాణ అంశం వచ్చేసరికి అందరి దారీ ఇక్కడ ఒక్కటిగానే ఉండేది. న్యాయవాదులు, వైద్యులు సహా కాకతీయ విశ్వవిద్యాలయం అందించిన మేధోసమాజం, తక్షణం స్పందించే విద్యార్థులు ఉండటం వంటి సానుకూల అంశాలు బీఆర్ఎస్‌కు కలిసివచ్చాయి. మొదట్లో సంస్థాగత నిర్మాణం లేకపోయినా బోయినపల్లి వినోద్‌కుమార్, సహోదర్‌రెడ్డి, కోల జనార్దన్, జన్ను జకార్య, కరిమిళ్ల బాబురావు, మందాడి సత్యనారాయణరెడ్డి వంటివారితో పోలిస్తే వయస్సులో యువకుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి అందరిలో క్రియాశీలకంగా వ్యవహరించేవాడు. ఏదైనా టాస్క్ అప్పగిస్తే పూర్తి చేసేదాకా విడిచిపెట్టనితనం పెద్దికి ఉండటంతో కేసీఆర్ ఆంతరంగికుల్లో పెద్ది ఒకడిగా నిలిచారు. బీఆర్ఎస్‌లో చేరినప్పటి నుంచి చివరి దాకా ఉమ్మడి వరంగల్ రాజకీయంగా, ఉద్యమ పరంగా ఏ నిర్ణయం తీసుకున్నా పెద్ది ముందుండేవారు.



### కేసీఆర్ ఆంతరంగికుల్లో ఒకడిగా

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆంతరంగికుల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒకడిగా చేరిపోయాడు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా ఉన్న సమయంలో అప్పటి జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసేందుకు వెళ్లారు. ఆ సమయంలో జడ్పీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా నియమితులైన తర్వాత టీడీపీ అవినీతిపై అలుపెరుగకుండా పోరాటం చేశారు. జడ్పీ చైర్మన్ బస్వారెడ్డి అవినీతిని బయటపెట్టడంలో పెద్ది వాక్పటిమ, ఆయా అంశాలపై పరిశోధన, నాయకత్వ లక్షణాలు అధినేత కేసీఆర్‌ను ఆయనకు మరింత దగ్గర చేశాయి. 2004 ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా కంభంపాటి లక్ష్మారెడ్డిని గెలిపించడంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. బీఆర్ఎస్ టికెట్ సాధించి, తెలంగాణ వాదాన్ని నెత్తికెత్తుకొని ఊరూరా ప్రచారం చేసి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ వ్యాప్తంగా 10 మంది ఉంటే నలుగురు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన (దుగ్యాల శ్రీనివాసరావు, మందాడి సత్యనారాయణరెడ్డి, కంభంపాటి లక్ష్మారెడ్డి, బండారి శారారాణి)వారే ఉండటం వరంగల్ ఉద్యమ చైతన్యానికి మాయని మచ్చను తెచ్చిపెట్టింది. 10 మంది ఎమ్మెల్యేలు ఎవరికివారుగా షిరిడీకి వెళ్లి అక్కడ సమావేశమై తిరిగి

➤ మిగతా 2వ పేజిలో..



## కాశ్మీర్ సిఎం ఒమర్, పాయల్ దంపతులకు విడాకులు

**పరస్పర అవగాహనతో విడాకులకు సుప్రీం అంగీకారం**

న్యూఢిల్లీ, జూలై31(తరంగాలు ప్రతినిధి) జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా దాంపత్య బంధానికి అధికారికంగా ముగింపు పలికింది. దాదాపు 17 ఏళ్లుగా విడిగా జీవిస్తున్న ఈ దంపతులు పరస్పర అంగీకారంతో విడాకులు

➤ మిగతా 2వ పేజిలో..

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

- ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూలై31(తరంగాలు ప్రతినిధి) కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని

➤ మిగతా 2వ పేజిలో..



## సర్ గడువు పొడిగింపు

- మరో వారం రోజులు పొడిస్తూ ఇసి ఆదేశాలు
- ఆగస్ట్ 10 వరకు పొడగించినట్లు వెల్లడి

హైదరాబాద్,జూలై31 కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మరోమారు పొడిగించింది. ఆగస్టు 10 వ తేదీ వరకు ఓటర్లు తమ వివరాలను బీఎల్‌వో లకు అందజేయాలని

➤ మిగతా 2వ పేజిలో..

## పెద్ది అంతిమయాత్రకు భారీగా జనం రాక





- అంతిమయాత్రలో కన్నీరు పెట్టుకున్న హరీష్
- సత్యవతి రాథోడ్ తదితరుల రాక

వరంగల్, జూలై31(తరంగాలు ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన ఆప్త మిత్రుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, సుదర్శన్ రెడ్డికి తుది వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు నర్సంపేటకు తరలివచ్చారు. అభిమాన నాయకుడిని చివరిసారిగా చూసేందుకు జనం పోటెత్తడంతో పట్టణమంతా జనసంద్రంగా మారింది. పెద్ది అంతిమయాత్ర సందర్భంగా ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్

➤ మిగతా 2వ పేజిలో..

## కార్మికుల హక్కుల రక్షణకే టీఆర్‌టీయూ

- మాది కార్మికుల ఫ్రెండ్లీ పార్టీ.. అధికారంలోకి వచ్చాక కార్మికుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటాం
- దేశంలో లేబర్ చట్టాలు, ట్రేడ్ యూనియన్ల హక్కులను కాలరాసే కుట్ర చేస్తున్నారు
- ప్రభుత్వమే కార్మికుల శ్రమను దోచుకుంటూ.. ప్రైవేట్ శక్తులకు మార్గం చూపుతోంది
- ఎట్టి పరిస్థితుల్లో కార్మికులు, ఉద్యోగులు,టీచర్లకు అన్యాయం జరగనివ్వం
- తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్ ను కార్మిక లోకానికి అంకితం చేస్తున్నాం
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



➤ 2వ పేజిలో..

## కాశ్మీర్ సిఎం ఒమర్, పాయల్ దంపతులకు విడాకులు

తీసుకోవాలని నిర్ణయించుకోగా, వారి అభ్యర్థనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. అలాగే ఒకరిపై ఒకరు దాఖలు చేసుకున్న అన్ని న్యాయపరమైన కేసులను ఉపసంహరించుకోవడానికి కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ కేసును జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ అలోక్ అరధే ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా ఇరు పక్షాల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఒమర్ అబ్దుల్లా ? పాయల్ తమ మధ్య ఉన్న అన్ని విభేదాలను పరిష్కరించు కున్నారని కోర్టుకు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద పరస్పర అంగీకారంతో వివాహ బంధాన్ని రద్దు చేయాలని కోరుతూ జూలై 22న సంయుక్త పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా, పాయల్ 1994లో వివాహం చేసుకున్నారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో పనిచేస్తున్న సమయంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి, ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి జహీర్, జమీర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే 2009 నుంచే ఇద్దరూ విడిగా నివసించడం ప్రారంభించగా, 2011లో తమ దాంపత్య జీవితం ముగిసిందని ఒమర్ అబ్దుల్లా బహిరంగంగా ప్రకటించారు.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యాసెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది. పాక్ సైన్యం తమ అరాచకాలను దాచడానికి స్థానిక ఆసుపత్రులు, వీధుల నుంచి అమాయక పౌరుల మృతదేహాలను బలవంతంగా ఎత్తుకెళ్లి మాయం చేస్తోందని జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నేతలు ఆరోపిస్తున్నారు.

## టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సర్ గడువు పొడిగింపు

స్పష్టం చేసింది. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 17న డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని సెప్టెంబర్ 16వ తేదీ వరకు ÷-లకెయిములు, అభ్యంతరాలను స్వీకరిస్తామని వివరించింది. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు క్లెయిములను అభ్యంతరాలను పరిష్కరిస్తామని ,అక్టోబర్19న ఫైనల్ పబ్లికేషన్‌ను విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది.

## గోదావరి వరద ఉధృతి

**• ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం**

హైదరాబాద్,జూలై31 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి, గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు.

# పెద్ది అంతిమయాత్రకు భారీగా జనం రాక





స్తంభించగా, ఎటు చూసినా పెద్ది అభిమానులే కనిపించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహం వరంగల్ జిల్లాలోని నర్సంపేటకు చేరుకున్నప్పటి నుంచి పట్టణం లోని వీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజ లు తమ అభిమాన నాయకుడికి చివరి వీడ్కోలు పలికేందుకు బారులు తీరారు. అభిమానుల రద్దీతో నర్సంపేట ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. వాహ నాలు నెమ్మదిగా కదలడంతో పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకు చెప్పులు వేసుకోనని దీక్ష పట్టిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్న మీద నిలబడింది. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమ యాత్రలో సత్యవతి రాథోడ్ పాల్గొని కిలోమీటర్ల దూరం చెప్పులు లేకుండానే నడిచింది. కేసీఆర్ మరోసారి సీఎం అయ్యేంత వరకు చెప్పులు వేసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. మరో వైపు అంత్యక్రియల్లో పాల్గొనడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లికి చేరుకున్నారు.

# ఓరుగల్లు పోరు కెరటం.. పెద్ది

వచ్చాక నాటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో, పీసీసీ అధ్యక్షుడు కే కేశవరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారనే విశ్వసనీయ సమాచారాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు చేరవేసిన వారిలో పెద్ది ముఖ్యుడు॥శీశ్రీఱఅఎం

### ఎంతటివారినైనా ధైర్యంగా ఎదుర్కొని..

పెద్దికి ఎంతటివారినైనా ఎదుర్కొంటాడనే ముద్ర మొదటి నుంచీ ఉన్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు వంటి హేమాహేమీల జిల్లా పర్యటనలు వరంగల్ ఉమ్మడి జిల్లాను అతలాకుతలం చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. వరంగల్ నుంచి వైఎస్, చంద్రబాబు ప్రభలు కొనసాగుతున్న.. అటు కాంగ్రెస్‌కు, ఇటు టీడీపీకి బలమైన నాయకత్వం ఉన్న సమయంలో వారిని ఎదుర్కొనేందుకు వాటి కన్నా బలమైన తెలంగాణ వాదం, దీనికితోడు కేసీఆర్ ఇచ్చిన గుండెధైర్యంతో పెద్ది సుదర్శన్‌రెడ్డి తనను తాను సాయుధుడిగా మలచుకునేలా చేసింది. పెద్ది నాయకత్వ పటిమను చూసి కేసీఆర్ 2006లో పెద్దిని వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిని చేశారు. అప్పటి నుంచి పెద్ది ఇక వెనుదిరిగి చూడలేదు.

### వరుస ఉపఎన్నికలు..ఉద్యమకేంద్రాలు

ఉపఎన్నికలు ఉద్యమవ్యాప్తికి దోహద కేంద్రాలుగా కేసీఆర్ మార్చిన ప్రతి సందర్భంలోనూ వరంగల్ తన ప్రత్యేకత చాటుకున్నది. అధినేత కేసీఆర్ ఆలోచనలను అమలు చేసే కరడుగట్టిన సైనికుడిగా పెద్దికి ప్రత్యేక ముద్ర ఉన్నది. 2006లో కేసీఆర్ కరీంనగర్ ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికల బరిలో నిలిచినపుడు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలను కరీంనగర్ ప్రచారంలో మమేకం చేశారు. 2008లో ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామా చేసిన సమయంలోనూ, 2010 ఉపఎన్నికల సమయంలోనూ, 2012 పరకాల ఉపఎన్నికల సందర్భంలోనూ పెద్ది సమన్వయ సారథ్యం వహించారు.

### ఓడిపోయినా కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం

తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం 2014 ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి పోటీచేసి ఓడిపోయారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలు, తెలంగాణ ఉద్యమంలో మమేకమైన తీరుకు ముచ్చటపడిన కేసీఆర్ ఆయనకు రాష్ట్రస్థాయిలో సముచితస్థానం కల్పించారు. రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పెద్ది సుదర్శన్‌రెడ్డికి అవకాశం కల్పించారు. ఆ తర్వాత 2018లో నర్సంపేట నుంచి పెద్ది ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్న క్రమంలో కేసీఆర్ పెద్ది కోరికతో ఆ అవకాశాన్ని నర్సంపేటకు కల్పించారు.

### మలుపు తిప్పిన ఘటనలకు సారథ్యం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కరడుగట్టిన సైనికుడిగా సుదర్శన్‌రెడ్డి తనను తాను మలుచుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పే అనేక ఘటనలకు వరంగల్‌ను వేదిక చేయడంలో కీలకపాత్ర పోషించారు. పార్టీ ఇచ్చిన ఏ ఉద్యమ కార్యాచరణ అయినా విజయవంతం కావాల్సిందే. మొత్తం తెలంగాణ ఉద్యమాన్నే మలుపుతిప్పిన మానుకోట ఘటన, రాయినిగూడెం తిరుగుబాటు పెద్ది జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే జరుగటం గమనార్హం. తెలంగాణ విశ్వరూప సభ, 2010 డిసెంబర్ 16న 25 లక్షల మందితో నిర్వహించిన భారీ బహిరంగ సభ తెలంగాణ మహాగర్జన ప్రపంచ ప్రజా, రాజకీయ ఉద్యమాల చరిత్రలో కీలకంగా నిలిచిపోయాయి. ఈ సభలు పెద్ది జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగినవే. సినీనటుడు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని నెలకొల్పి తెలంగాణ అంశంపై ఎటూ తేల్చని వైనాన్ని ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ పోరాటాలు చేపట్టింది. ఆ సమయంలో వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు తెలంగాణ వాదంపై తేల్చని చిరంజీవిపై కోడిగుడ్లు విసిరి నిరసన తెలిపిన ఘటనను ప్రత్యేకంగా చెప్పుకొంటారు. ఈ ఘటనకు నర్సంపేట సాక్షీభూతంగా నిలిచింది. నాడు చంద్రబాబు పాలకుర్తి పర్యటన ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఉద్రిక్తతల నడుమ వేలాది మంది గూండాలతో చంద్రబాబు పర్యటిస్తే 'చంద్రదండు'ను అడ్డుకుంటామని పార్టీ నిర్ణయం తీసుకోగా జిల్లా పార్టీ సమన్వయంతో ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టి, వాటిని విజయవంతం చేసినవారిలో పెద్ది కీలకపాత్ర పోషించారు॥శీశ్రీఱఅఎం

### తెలంగాణ వచ్చాకనే పెండ్లి

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతే పెండ్లి చేసుకుంటానని పెద్ది ప్రతినబూనారు. ఆ కల సాకారమైన తర్వాతే ఉద్యమకారిణి స్వప్నతో పెద్దికి వివాహమైంది. తిరుపతిలో జరిగిన వారి పెండ్లికి కేసీఆర్, శోభమ్మ దంపతులు, పార్టీ రాష్ట్ర, జిల్లా ముఖ్యనాయకులు అనేకమంది హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎంత దగ్గరివాడో, కేసీఆర్ కుటుంబానికి అంతే దగ్గరివాడుగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మెదిలి అందరితలలో నాలుకలా మారిన నేపథ్యాన్ని ప్రతి ఒక్కరూ నెమరువేసుకుంటున్నారు.

## కార్మికుల హక్కుల రక్షణకే టీఆర్‌టీయూ

హైదరాబాద్, జూలై 31, తరంగాలు ప్రతినిధి : కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్‌టీయూ)ను ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్‌టీయూ లోగోను ఆవిష్కరించిన ఆమె, కార్మికులు, ఉద్యోగులు, యువత ప్రయోజనాల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే కార్మికులకు అనుకూల ప్రభుత్వాన్ని అందిస్తామని, టీఆర్‌టీయూను కార్మిక లోకానికి అంకితం చేస్తున్నామని కవిత పేర్కొన్నారు. లోగోలో ఒకవైపు పెన్ను, మరోవైపు పనిముట్టు ఉండటం ద్వారా అన్ని రంగాల కార్మికులకు తమ పార్టీ అండగా ఉంటుందనే సందేశాన్ని ఇచ్చామని వివరించారు.దేశంలో కార్మిక హక్కులు, లేబర్ చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని, కార్మికుల హక్కులను కాపాడేందుకు ట్రేడ్ యూనియన్లు అత్యవసరమని ఆమె అన్నారు. చదువుకున్న యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఉద్యోగులు రోజులో ఎక్కువ సమయం కార్యాలయాల్లోనే గడుపుతున్నందున వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వమే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాల ద్వారా శ్రమదోపిడీకి పాల్పడుతోందని, కార్మికులు సమస్యలు చెప్పినా బెదిరింపులు, కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు. ట్రేడ్ యూనియన్లు రాజ్యాంగబద్ధమైన హక్కు అని, వాటి రక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. 1926 నుంచి అమల్లో ఉన్న ట్రేడ్ యూనియన్ చట్టాల స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లతో బలహీనపరుస్తోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలు ఈ చట్టాలను అమలు చేయబోమని ప్రకటించినట్లు పేర్కొంటూ, తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కార్మికులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి కనీస వేతనం రూ.20 వేలు ఉండాలని లేఖ రాశారని గుర్తుచేసిన కవిత, ప్రస్తుతం రూ.16 వేలు ప్రతిపాదించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్లపై అధిక చలాన్ల పేరుతో వేధింపులు జరుగుతున్నాయని, వారి రోజువారీ ఆదాయం జరిమానాలకే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎల్లప్పుడూ పేదలు, కార్మికులు, ఉద్యోగుల పక్షాన ఉండాలని సూచించారు.

ఐటీ, ఫార్మా రంగాల్లో కూడా ఉద్యోగ భద్రత కోసం ట్రేడ్ యూనియన్లు అవసరమని కవిత అన్నారు. ఇటీవల జీనోమ్ వ్యాలీలో వందలాది తెలుగు ఉద్యోగులను తొలగించిన ఘటనను ప్రస్తావిస్తూ, యూనియన్లు లేకపోవడం వల్లే యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా పనిచేసే వాతావరణం కల్పించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు.

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

- **పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం**
- **పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్ఎస్ అధినేత**



హైదరాబాద్,జూలై31 పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేటీఆర్ పై కేసుల విషయంలో ప్రభుత్వం పై మండిపడిన కుంట సిద్దిరాములు



**హైదరాబాద్ జులై 31 ( తరంగాలు )**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెట్టినా ఏ ఒక్కటీ కూడా నిలవలేదని,తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు పెట్టి అబాస్ పాలవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈకార్ రేస్ కేసు నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఈ అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబ్బు సంచులతో దొరికిన దొంగ అని ఆటలు చెల్లవని పార్టీని బద్నామ్ చేయాలని చూస్తే అది కాంగ్రెస్ పార్టీ ముక్యమంత్రి రేవంత్ రెడ్డి మెడకు చుట్టుకుందని,ఇప్పటికైనా పిచ్చి మాటలు ప్రయత్నాలు మానుకోవాలని ముందు మీ పార్టీ కుమ్ము లాటల సంగతి చూసుకోవాలని 132 డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుంట సిద్ధిరాములు నాంపల్లి కోర్టు దగ్గర విలేకర్ల సమావేశంలో దుయ్యబట్టారు.

# నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక

- వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన
- విలేఖరుల సమావేశంలో
- బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** వెలుగుమట్ల లో నిరుపేదల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు తెలిపారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్యను ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహారాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం దారుణం అని ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడంమే కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యల వల్ల గుడిసె వాసులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. నేడు ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి
ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేతవరపు కృష్ణారావు ,వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్,ఎండీ అమిత్,మట్ట నవ్య,మౌనిక, పోలూరి రాము,శివరాత్రి కృష్ణ, బుజ్జి నరసింహారావు, హసీనా, డి. రాము, వేముల కోటేశ్వరరావు, ఖదీర్ పాషా తదిరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై కీలక చర్చ.



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి జూలై 31 తరంగాలు** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.ఈ నిర్ణయం కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందంవ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరపున ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య లకు కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కురుమల సంక్షేమం, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను అవమానించే వ్యాఖ్యలు బాధాకరం

### -సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి



**కుత్బుల్లాపూర్ జులై 31 ( తరంగాలు )**
తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అంటూ సంబోధించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి, ఉద్యోగాల కోసం శ్రమిస్తున్న యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే యువతను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలు చేయడం కంటే, వారికి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వీరారెడ్డి నరేందర్ రెడ్డి కొన్ని ప్రశ్నలు సంధించారు.లి జీవితంలో ఎప్పుడైనా ఏదైనా పోటీ పరీక్ష రాశారా?లి ఎప్పుడైనా ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరయ్యారా?లి ఎప్పుడైనా ఏదైనా వృత్తిపరమైన సంస్థలో ఉద్యోగిగా పనిచేశారా?ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల సామర్థ్యాన్ని ప్రశ్నించడం కంటే, వారి ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను పెంపొందించే విధానాలను ప్రభుత్వం రూపొందించాలని ఆయన సూచించారు.తెలంగాణ యువతే రాష్ట్ర భవిష్యత్తని పేర్కొన్న శ్రీ వీరారెడ్డి నరేందర్ రెడ్డి, యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకుని, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అంతర్రాష్ట్ర గృహ చోరీ ముఠా అరెస్ట్

- ఎన్కూరు ఎస్ ఐ పి.సంధ్య




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** పలుమార్లు రెక్కీ నిర్వహించి గృహచోరీలకు పాల్పడిన నిందితుల వ్యవహారం వెలుగులోకి. ఖమ్మం జిల్లా ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో 18-06-2025న నమోదైన క్రైమ్ నెం.104/2025 గృహచోరీ కేసును ఏన్కూరు పోలీసులు ఛేదించారు. ఈ కేసులో జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ మరియు గాదె నాగరాజులను అరెస్ట్ చేసి విచారించగా, సాంకేతిక ఆధారాలు దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాల ద్వారా అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఏన్కూరు గ్రామానికి చెందిన గాదె నాగరాజు ఏన్కూర్ మండలం జన్నారం గ్రామానికి చెందిన తన బాబాయి గాదె రామారావుతో ఆస్తి వివాదం ఉండటంతో, అతని ఇంటిలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు ఉన్నాయని భావించి, వాటిని దొంగిలించేందుకు కుట్ర పన్నాడు. హుజూర్‌నగర్ సబ్‌జైలులో ఉన్న సమయంలో పరిచయమైన చల్ల అలియాస్ చిల్లరి సురేష్, జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ ఖాజా నాగ వీర భాస్కరరావు అలియాస్ భాస్కర్ల కు ఈ విషయం చెప్పి, తన బాబాయి ఇంటిలో దొంగతనం చేయాలని ప్రోత్సహించాడు.17-06-2025న నిందితులు గుంటూరు నుండి ఏన్కూరుకు వచ్చి ముందుగా గాదె రామారావు ఇంటిని లక్ష్యంగా చేసుకున్నారు. అయితే ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండటంతో దొంగతనం చేయలేకపోయారు. అనంతరం సమీపంలో తాళం వేసి ఉన్న అన్నదేవర రాధమ్మ ఇంటిని గమనించి, తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి నగదు రూ.1,10,000/-తో పాటు బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. అనంతరం గ్రామ శివారులో సొత్తును పంచుకొని నగదును వాటాలుగా పంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.అయితే తమ అసలు లక్ష్యమైన గాదె రామారావు ఇంటిలో దొంగతనం చేయాలనే ప్రయత్నాన్ని నిందితులు అక్కడితో ఆపలేదు.29-06-2025న మరోసారి ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారు. కానీ ఇంటి వద్ద ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో దొంగతనం చేయకుండా వెనుదిరిగారు. 22-01-2026న మళ్లీ గుంటూరు నుండి ఏన్కూరుకు వస్తున్న మార్గంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెంలో తాళం వేసి ఉన్న ఒక ఇంటిలో దొంగతనం చేసి బంగారు చంద్రహారం, వెండి పట్టీలు అపహరించారు. అనంతరం ఏన్కూరుకు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద మరోసారి రెక్కీ నిర్వహించినప్పటికీ ఇంటి పరిసరాల్లో ప్రజలు ఉండటంతో తమ ప్రణాళికను అమలు చేయలేక తిరిగి వెళ్లిపోయారు.04-02-2026న మరోసారి ఏన్కూరు కు వచ్చి గాదె రామారావు ఇంటి వద్ద పరిస్థితులను పరిశీలించారు. అయితే ఆ రోజు కూడా అనుకూల పరిస్థితులు లేకపోవడంతో దొంగతనం చేయకుండా వెనుదిరిగారు. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో కనిపించిన తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతాల్లో గృహచోరీలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారు. దర్యాప్తులో నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక గృహచోరీ కేసులకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాకు చెందినవారని, దొంగిలించిన బంగారు ఆభరణాలను గాదె వెంకట్ రెడ్డి ద్వారా విక్రయించేందుకు ప్రయత్నించారు. ఈ కేసులో నిందితులు వ్యవస్థీకృత నేర ముఠాగా పనిచేసినట్లు తేలడంతో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 111ను కూడా చేర్చడం జరిగింది.ప్రస్తుతం జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ మరియు గాదె నాగరాజులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, చల్ల అలియాస్ చిల్లరి సురేష్ పీడీ చట్టం కింద జైలులో ఉన్నాడు. ఖాజా నాగ వీర భాస్కరరావు అలియాస్ భాస్కర్,గాదె వెంకట్ రెడ్డి పరారీలో ఉండగా, వారి అరెస్టు మరియు మిగిలిన చోరీ సొత్తు స్వాధీనం కోసం దర్యాప్తు కొనసాగుతోంది.
దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ముఖ్యాంశాలుదర్యాప్తులో నిందితులు అత్యంత ప్రమాదకరమైన అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠాకు చెందిన వారని వెల్లడైంది. జల్లేపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకీ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 23కు పైగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. ఇతనిపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ కూడా కొనసాగుతోంది. గృహచోరీలు, దొంగతనాలు మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతూ, పలుమార్లు అరెస్టై జైలుకు వెళ్లినప్పటికీ తన నేర కార్యకలాపాలను కొనసాగిస్తున్న అలవాటైన నేరస్థుడిగా దర్యాప్తులో తేలింది. చల్ల అలియాస్ చిల్లరి సురేష్ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 35కు పైగా గృహచోరీ, దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. ప్రస్తుతం ఇతను రాజమండ్రి సెంట్రల్ జైలులో పీడీ చట్టం కింద నిర్బంధంలో ఉన్నాడు. ఇతను అంతర్రాష్ట్ర గృహచోరీ ముఠాలో కీలక సభ్యుడిగా, అనేక జిల్లాల్లో వరుసగా గృహచోరీలకు పాల్పడిన ప్రమాదకర నేరస్థుడిగా ఉన్నాడు.దర్యాప్తులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏన్కూరు గ్రామానికి చెందిన గాదె నాగరాజు తన బాబాయి గాదె రామారావు ఇంటిలో దొంగతనం చేయించేందుకు ఇలాంటి అత్యంత ప్రమాదకరమైన, అలవాటైన అంతర్రాష్ట్ర నేరస్థులను స్వయంగా సంప్రదించి ఏన్కూరుకు పిలిపించాడు. తన వ్యక్తిగత ఆస్తి వివాదాన్ని పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో పలుమార్లు రెక్కీ నిర్వహింపజేసి, దొంగతనం చేయించేందుకు కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. గాదె రామారావు ఇంటిలో 17-06-2025, 29-06-2025, 22-01-2026, 04-02-2026 తేదీల్లో పలుమార్లు దొంగతనం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండటం లేదా పరిసరాల్లో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రతిసారి వారి ప్రయత్నం విఫలమైంది. తమ లక్ష్యాన్ని సాధించలేకపోయిన నిందితులు, అవకాశం చూసి సమీపంలోని తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా ఎంచుకుని గృహచోరీకి పాల్పడ్డారు.నిందితుల గత నేర చరిత్ర, వారి నిర్వహణ విధానం, రాష్ట్రాల మధ్య సంచరిస్తూ నేరాలు చేయడం, సంఘటితంగా పనిచేయడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్ 111 (ఆర్గనైసేడ్ క్రైమ్)ను కూడా చేర్చడం జరిగింది. దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ప్రజలకు ఎస్ ఐ ఎన్. సంధ్య పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తలుపులు, కిటికీలు సక్రమంగా మూసి ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ఇళ్లను ఎక్కువ రోజుల పాటు మూసి ఉంచాల్సి వస్తే సమీప బంధువులు లేదా పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, వీలైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే ఆస్తి నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రబాబు, పోలీస్ కానిస్టేబుళ్లు రవి, శంకర్ మరియు వినయ్ సాంకేతిక ఆధారాల సేకరణ,నిందితుల గుర్తింపు, గాలింపు చర్యలు, దర్యాప్తు నిర్వహణ మరియు అరెస్టు ప్రక్రియలో విశేష కృషి చేసి సహకరించినట్లు ఎస్ ఐ ఎన్. సంధ్య తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే
# విడుదల చేయాలని విద్యార్థులు మహాధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి జూలై 31 తరంగాలు**
యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం 10 వేల కోట్లు విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలివిద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి, ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు.పల్లగొర్ల మోదీరాందేవ్ విద్యార్థులకు రావలసిన 10వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వేల మంది విద్యార్థులతో మహా ధర్నా రోడ్లన్నీ విద్యార్థులతో నిండిపోయాయి వందలాది మంది పోలీసులు,విద్యార్థి నాయకులు బస్సుల పైకెక్కి నినాదాలు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, మాట్లాడుతూవిద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది.ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి. పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి. మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని. విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు . ఇంజనీరింగ్,ఎంబీఏ, ఎంసీఏ, చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి. సంక్షేమ హాస్టల్స్‌కు సొంతభవనాలు నిర్మించాలి.అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి. 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది. ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు. హాస్టలకు సొంత భవనాలులేవు.ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది.ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది. ఇక ఊరుకునే ప్రసక్తే లేదు.ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి, విద్యారంగానికి నిధులు కేటాయించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లరయశ్వంత్,జినుకల జస్వంత్ అరుణ్ ,ప్రవీణ్,శివ,లవ్దే రామ్ చరణ్ నాయక్, లింగస్వామి ,శ్రీకాంత్,హరీష్, దామోదం ,ప్రశాంత్ ,లోకేష్,మానస,సంతోష, శైలజ,విగ్నేశ్వరి,మౌనిక, సాత్విక,తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్'
# జిల్లాస్థాయి పోటీలు ఘనంగా ముగింపు



- **డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువత భవిష్యత్తు ఉజ్వలం: జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్**

**భద్రాచలం తరంగాలు న్యూస్ జూలై 31:**
భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు మేరా యువ భారత్ (వీ దీప్తుతీఫ్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' అంశంపై జిల్లాస్థాయి ఎనిమిది విభాగాల పోటీలు శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భద్రాచలం ఛత్తీస్‌గఢ్ సరిహద్దుకు సమీపంలో ఉండటంతో కొంతమంది యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవగాహన లేకపోవడం వల్ల యువత తప్పుదారి పడుతోందని, తన కోర్టుకు వచ్చే కేసుల్లో యువతకు సంబంధించినవే అధికంగా ఉంటున్నాయని తెలిపారు. యువతపై ఒకసారి క్రిమినల్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశాలకు వెళ్లే అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ఈ సందర్భంగా కవితా రచన, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాసం, గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం/రీల్స్, స్కిట్ (నాటకం) విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి విజేతలు:లి పెయింటింగ్ -- పి. అనూషలి షార్ట్ ఫిలిం/రీల్స్ -- బి. రమ్యలి కవితా రచన -- జి. అక్షయలి స్లోగన్ రైటింగ్ -- ఇ. కళ్యాణిలి ఉపన్యాసం -- బి. పద్మావతిలి నాటకం -- కె. స్రవంతి అండ్ టీంలి గ్రూప్ డాన్స్ -- సిహెచ్. నీలిమ అండ్ టీంలి గ్రూప్ సాంగ్ -- పి. ధన్మిక అండ్ టీంజిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట్ రాంబాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. శివ నాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం. వెంకట్ రాంబాబు, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## రెండో ప్రమాద హెచ్చరిక.. అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ అంకిత్



**భద్రాచలం, టౌన్ తరంగాలు న్యూస్ జూలై 31**
భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరుకుని రెండో ప్రమాద హెచ్చరిక జారీ కావడంతో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ శుక్రవారం వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, కరకట్ట, స్నానఘాట్లు, కూనవరం--భద్రాచలం రహదారి ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కలెక్టర్ సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ దిగవద్దని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు.

## విద్యార్థుల భద్రతతో చెలగాటం

- **100 కి.మీ దూరం నుంచి హాస్టల్ నిర్వహణ..! రెండు హాస్టళ్లకు ఒకే వార్డెన్.**
- **బీసీ సంక్షేమ శాఖలో పరిపాలనా వైఫల్యంపై ప్రశ్నలు**

**ఖమ్మం, జూలై 31(తరంగాలు ప్రతినిధి):**




ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ శాఖలో హాస్టళ్ల నిర్వహణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భద్రత, సంక్షేమాన్ని పక్కనపెట్టి అధికారులు పరిపాలన సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిబ్బంది నియామకాలు, అదనపు బాధ్యతల కేటాయింపులో పారదర్శకత లేదని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.చాలా కాలంగా మూతపడి ఉన్న బాణీగండ్లపాడు బీసీ బాలుర వసతి గృహాన్ని ఇటీవల తిరిగి ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే ఆ హాస్టల్‌కు ప్రత్యేక వార్డెన్‌ను నియమించకుండా, సుమారు 100 కిలోమీటర్ల దూరంలోని కిష్టారం బీసీ హాస్టల్ వార్డెన్‌కే అదనపు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని ఆరోపణలు వెలువడుతున్నాయి.ఇంత దూరంలో ఉన్న రెండు హాస్టళ్లను ఒకే వార్డెన్ ఎలా సమర్థవంతంగా పర్యవేక్షిస్తారని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల భద్రత, రోజువారీ హాజరు, ఆహార నాణ్యత, ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ వంటి కీలక అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో బాణీగండ్లపాడు హాస్టల్‌కు అదనపు బాధ్యతలు కేటాయించిన విధానంపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడం మరిన్ని సందేహాలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టూూూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల భద్రతను ప్రమాదంలోకి నెట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించి, వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక వార్డెన్‌ను నియమించి, విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు."విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా బీసీ సంక్షేమ శాఖ వెంటనే స్పందించాలి" అని టీఎస్ఎస్ఏ హెచ్చరించింది.

## పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళి

**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై.31, తరంగాలు**:నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం చెందగా వారి చిత్రపటానికి కేసముద్రం మండల బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గుగులోతు వీరు నాయక్, కమటం శ్రీనివాస్, మేకల సురేష్,కొమ్ము రాహుల్, దుబ్బాకుల వెంకన్న, కాసు సాయి, పందుల సంజీవ, పెండ్యాల రవి,సుధాకర్, బుర్ర కుమారస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శనివారం, 01 ఆగస్టు, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# గస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర.టిఎస్
- గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం
- బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి. హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు తాసిల్దార్ కార్యాలయానికి మరొక అర్.ఐ ని నియమించాలి




ఇల్లందు ప్రతినిధి జులై 31,( తరంగాలు ): ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో ఒక్కరే ఆర్.ఐ కావడంతో పట్టణ, మండల అన్ని రకాల రెవెన్యూ దరఖాస్తులు చూడటం వలన సకాలంలో ధ్రువపత్రాలు అందక పట్టణ, మండల విద్యార్థులు, ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే మరొక ఆర్.ఐ ని (అర్ ఐ-2) నియమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కువ జనాభా కలిగిన ఇల్లందు పట్టణం, మండలలకు కలిపి ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో గతంలో ఇద్దరు అర్,ఐ లు ఉండేవారని, ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందడంలో ప్రజలు కొంత ఇబ్బందిని ఎదుర్కొనేది. అలాంటిది ఇప్పుడు గత ఆర్.ఐ లు ఇద్దరు పదోన్నతి పై వెళ్లగా, వారు వెళ్లిన నాటి నుంచి నేటి వరకు ఒక్కరే ఆర్. ఐ ఇల్లందు పట్టణ, మండలం కలిపి విధులు నిర్వహిస్తు న్నారు. ఒక్కరే నిర్వహించడం అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఆర్. ఐ చూడటం వలన విద్యార్థులకు సకాలంలో దృవీకరణ పత్రాలు అందడం లేదు. ప్రస్తుతం విద్యాలయాల్లో అడ్మిషన్లు నడుస్తున్నాయి. ఉన్నత విద్య కొరకు అన్ని రకాల కౌన్సిలింగ్ లు కూడా నడుస్తున్నాయి. ఇలాంటి సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందక విద్యార్థులు విద్యాలయంలో అడ్మిషన్ కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కౌన్సిలింగ్ లలో సీట్ కేటాయించే పరిస్థితి లేదు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాని రైతుల సబ్సిడీ వ్యవహారాల్లో కానీ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ పడిగాపులు కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు . ధ్రువీకరణ పత్రం అందేలోపు దరఖాస్తు చేసుకునే తేదీలే ముగిస్తున్నాయి. ఆన్లైన్ చేసిన దరఖాస్తులు పట్టుకొని ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ దరఖాస్తుదారులు ప్రదక్షణలు చేస్తున్నారు . ప్రజల సమస్యను ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్. ఐ 2 ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం





- ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** యువజన కాంగ్రెస్ సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం లక్ష్యంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశాలు, 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, నిర్వహించిన ప్రతి సమావేశాన్ని ఐ వై సి యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించడం, సర్ అంశంపై కార్యాచరణ చేపట్టడం, అలాగే ఆగస్టు నెలాఖరు నాటికి గ్రామ స్థాయి వరకు అన్ని యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి, యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వేజండ్ల సాయికుమార్ తెలిపారు.

## రహదారి పక్క ప్రమాదకర లోయను పూడ్చేయించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- ఇల్లందు ఎమ్మెల్యే, బాలాజీ నగర్ సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు





**ఇల్లందు ప్రతినిధి జులై 31,( తరంగాలు):** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారి ప్రక్కన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో భాగంగా సుమారు 20 అడుగుల పొడవు, పది ఫీట్ల లోతుతో కందకం తీసి కాంట్రాక్టర్ వదిలి వెళ్లిపోవడం జరిగింది. బాలాజీ నగర్ పంచాయతీ ప్రజలు ఈ మార్గం గుండా ఇల్లందు ప్రధాన రహదారికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వచ్చేది, రాత్రివేళ అయితే ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళనకు గురయ్యే వారు. కాంట్రాక్టర్ కు అధికారులకు ప్రజలు అనేకమార్లు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు వాపోయేవారు. ఈ విషయాన్ని సర్పంచ్ పాయం స్వాతి, సెక్రటరీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసి తెలపడంతో వెంటనే స్పందించి సింగరేణి జి.ఎం. తో మాట్లాడి గుంతను పూడ్చిసెందుకు మట్టి పనులు ప్రారంభించారు. గుంతను పూడ్చేసిన సందర్భంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, సెక్రటరీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు మేంబర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులుపాయం ఆంజనే యులు, తురుక విజయ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు విపత్తు నిర్వహణ చర్యలు సమీక్షించిన స్పెషల్ ఆఫీసర్

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: డీఆర్డీఏ పీడీ మధుసూదన్ రాజు**





**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై. 31, తరంగాలు:** వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ నేపథ్యంలో విపత్తు నివారణ చర్యలపై మండల స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డీఆర్డీఏ పీడీ మధుసూదన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్ రాజు మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించినందున మండల అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు తక్షణ సమాచారం, అవసరమైన సహాయం అందించాలని కోరారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న రహదారులు, వాగులు, లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైతే సమీప ప్రాంతాల్లో షెల్టర్ హౌస్‌లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి తగిన వసతి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ మరియు వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా డిజాస్టర్ సెల్‌తో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీవో జె. క్రాంతి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ. క్రాంతి కుమార్, ఏవో ఎ. వెంకన్న, ఎంపీఓ హరిష్, మెడికల్ ఆఫీసర్, ఏఈ (విద్యుత్), పీఆర్ ఉ ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, ఫైర్ శాఖల అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందు తాసిల్దార్ కార్యాలయానికి మరొక అర్.ఐ ని నియమించాలి.




**ఇల్లందు ప్రతినిధి జులై 31,( తరంగాలు ):** ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో ఒక్కరే ఆర్.ఐ కావడంతో పట్టణ, మండల అన్ని రకాల రెవెన్యూ దరఖాస్తులు చూడటం వలన సకాలంలో ధ్రువపత్రాలు అందక పట్టణ, మండల విద్యార్థులు, ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే మరొక ఆర్.ఐ ని (అర్ ఐ-2) నియమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎక్కవ జనాభా కలిగిన ఇల్లందు పట్టణం, మండలలకు కలిపి ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో గతంలో ఇద్దరు అర్,ఐ లు ఉండేవారని, ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందడంలో ప్రజలు కొంత ఇబ్బందిని ఎదుర్కొనేది. అలాంటిది ఇప్పుడు గత ఆర్.ఐ లు ఇద్దరు పదోన్నతి పై వెళ్లగా, వారు వెళ్లిన నాటి నుంచి నేటి వరకు ఒక్కరే ఆర్. ఐ ఇల్లందు పట్టణ, మండలం కలిపి విధులు నిర్వహిస్తు న్నారు. ఒక్కరే నిర్వహించడం అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఆర్. ఐ చూడటం వలన విద్యార్థులకు సకాలంలో దృవీకరణ పత్రాలు అందడం లేదు. ప్రస్తుతం విద్యాలయాల్లో అడ్మిషన్లు నడుస్తున్నాయి. ఉన్నత విద్య కొరకు అన్ని రకాల కౌన్సిలింగ్ లు కూడా నడుస్తున్నాయి. ఇలాంటి సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందక విద్యార్థులు విద్యాలయంలో అడ్మిషన్ కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కౌన్సిలింగ్ లలో సీట్ కేటాయించే పరిస్థితి లేదు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాని రైతుల సబ్సిడీ వ్యవహారాల్లో కానీ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ పడిగాపులు కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు . ధ్రువీకరణ పత్రం అందేలోపు దరఖాస్తు చేసుకునే తేదీలే ముగిస్తున్నాయి. ఆన్లైన్ చేసిన దరఖాస్తులు పట్టుకొని ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ దరఖాస్తుదారులు ప్రదక్షణలు చేస్తున్నారు . ప్రజల సమస్యను ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్. ఐ 2 ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.

## ముందస్తు విపత్తు నిర్వహణ చర్యలు సమీక్షించిన స్పెషల్ ఆఫీసర్

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: డీఆర్డీఏ పీడీ మధుసూదన్ రాజు**




**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై. 31,తరంగాలు:** వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ నేపథ్యంలో విపత్తు నివారణ చర్యలపై మండల స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డీఆర్డీఏ పీడీ మధుసూదన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్ రాజు మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించినందున మండల అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు తక్షణ సమాచారం, అవసరమైన సహాయం అందించాలని కోరారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న రహదారులు, వాగులు, లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని,అవసరమైతే సమీప ప్రాంతాల్లో షెల్టర్ హౌస్‌లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి తగిన వసతి,అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ మరియు వైద్య ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో జిల్లా డిజాస్టర్ సెల్‌తో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీవో జె. క్రాంతి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ. క్రాంతి కిరణ్,ఏవో ఎ. వెంకన్న, ఎంపీఓ హరిష్, మెడికల్ ఆఫీసర్, ఏఈ (విద్యుత్), పీఆర్ ఉ ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, ఫైర్ శాఖల అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జూలై. 31,తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సంతోష్ నగర్ కాలనీలో బోనాల పండుగ వేడుకలు శుక్రవారం కన్నులపండువగా సాగాయి. స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను తలపై ఎత్తుకుని, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ఊరి ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ భద్య, శ్రీరామ్ కిరణ్, డాక్టర్ యాకాంతం, బానోతు కిషన్, రమేష్, మనోజ్ లతో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బోనాలు మరియు తీజ్ సంబరాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.



# నాణ్యమైన విద్య,మౌలిక వసతులపై కలెక్టర్ ఫోకస్

- పాఠశాలలను ఆకస్మిక కలిసి చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి , జూలై 31, తరంగాలు : వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, భవన నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్, పాత భవనం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలిక తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు, కాంపౌండ్ గేట్ పనులు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తరగతి గదుల్లో విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, ఇతర ప్రభుత్వ సంక్షేమ సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే ప్రాంతంలోని పాత పాఠశాల భవనం పునరుద్ధరణ పనులను పరిశీలించి, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) నుంచి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. రెనోవేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎంఎం. ఉంద్రాతి సుజన్ తేజ, వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 10 నా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరో జయప్రదం చేయండి



**సిఐటియు పిలుపు**

**ఇల్లందు ప్రతినిధి జులై 31,( తరంగాలు ):** ఇల్లందు లోని ఇళ్ళందుల పడ్, స్టేషన్ బస్తీ, రొంపేడు , నాయకుల గూడెం అంగన్వాడీ సెక్టార్ ల మీటింగుల్లో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో. యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఈసం వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, జనరల్ బాడీ సమావేశం కళ్లేపల్లి మరియు, ఆరెం అరుణ, షేక్ ఫాతిమా ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్స్ లకు బి ఎల్ ఓ డ్యూటీ లను రద్దు చేయాలని, పీఎం శ్రీ, ప్రీ ప్రైమరీ స్కూల్ లను ఐసిడిఎస్ ద్వారా నడిపించాలని నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టం, విబిజి రామ్ జి చట్టం లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు 10న జైలు భరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినందున ఢిల్లీ లో రైతాంగం ఏడాది పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పోరాటానికి తలొగ్గి నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పి ఆ చట్టాలను రద్దు చేసిందని, అలాగే జెన్జీ, కాక్రోచ్ జనతా పార్టీ, యువత నీట్ పేపర్ లీకు కు వ్యతిరేకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంలో పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మిలిటరీ బలగాలు ను ప్రయోగించి హింసాత్మక ఘటన కొనసాగించిందని,అయినా సరే విద్యార్థులు, యువత వెనుతిరుగకుండా మరింత ఉత్సాహంగా పోరాటాన్ని కొనసాగించారని ఆ పోరాటానికి తలొగ్గిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండోసారి ఓడిపోయి విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయించిందని తెలిపారు. భవిష్యత్తులో కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి 29 చట్టాలు పునరుద్ధరించే వరకు పోరాటం చేస్తామని ఈ పోరాటానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తలొగ్గి 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆరేటి సంధ్య,అరుణ, నక్క సుశీల, దేవమణి వనజ, దయామతి, అంజమ్మ,, ఆదిలక్ష్మి, శ్రీదేవి, లక్ష్మి,మంగ,తిరుమల, తదితరులు పాల్గొన్నారు.



## బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.31, తరంగాలు:**వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం మండలం, గాంధీనగర్ లో చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్, తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్ కు చెందిన బానోతు దుర్గ్యా యొక్క కుమార్తె వెన్నెల (22) కు కురవి మండలం, మొగిలిచర్ల గ్రామ శివారు రేకుల తండాకు చెందిన గుగులోతు స్టాలిన్  అనే వ్యక్తితో వివాహం జరిగింది.పెళ్లయిన ఆరు నెలల పాటు వీరి కాపురం సజావుగానే సాగినప్పటికీ,ఆ తర్వాత దంపతుల మధ్య చిన్న చిన్న గొడవలు ప్రారంభమయ్యాయి. దీంతో వెన్నెల, ఆరు నెలల క్రితం భర్త తో విడాకులు తీసుకోని గాంధీనగర్‌లోని తన పుట్టింటికి వచ్చేసింది.అప్పటి నుండి మానసిక బాధతో ఉన్న వెన్నెల, గతంలో రెండు సార్లు ఆత్మహత్య చేసుకుంటానని అనగా కుటుంబ సభ్యులు సర్దిచెప్పారు. అయితే శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు కూలి పనులకు వెళ్లిన సమయంలో, వెన్నెల పొలం వద్ద ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు కలిసి బావిలో వెతకగా వెన్నెల మృతదేహం లభ్యమైంది.మృతురాలి తండ్రి బానోతు దుర్గ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ యోధుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇకలేరు

- ‘మృత్యువును జయించి వస్తావనుకుంటే.. శవమైపోయావా అన్నా!’
- కన్నీరుమున్నీరవుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై.31,తరంగాలు**:ఆయనొక సామాన్య రాజకీయ నాయకుడు కాదు.. ప్రజా హృదయ విజేత. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గులాబీ జెండా చేతబట్టి కేసీఆర్  నమ్మకమైన బంటుగా, సింహంలా కదిలిన పోరాట యోధుడు. నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నర్సంపేట ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ పూర్వ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి  అకస్మాత్తు మరణం ఉమ్మడి వరంగల్ జిల్లాను, ముఖ్యంగా కేసముద్రం ప్రాంతాన్ని తీవ్ర శోకసముద్రంలో ముంచెత్తింది. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఆయన గురువారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారన్న వార్త వినగానే, కేసముద్రం ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా గుండెలు పగిలేలా రోదించారు.

### కన్నీటి వీడ్కోలు.. స్తంభించిన కేసముద్రం.

పెద్ది సుదర్శన్ రెడ్డి  మరణవార్త తెలియగానే కేసముద్రం మండల కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వ్యాపారస్తులు, సామాన్య ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. మండలంలోని ప్రతి ఒక్కరూ  ప్రధాన  రోడ్లపై పెద్ది సుదర్శన్ రెడ్డి  భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా తమ ప్రియతమ నేతను స్మరించుకుంటూ స్థానిక నేతలు, ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. ‘మృత్యువును జయించి మా మధ్యకు తిరిగి వస్తాడనుకుంటే.. ఇలా శవమైపోయావా అన్నా’ అంటూ కార్యకర్తలు కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించాయి.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గుగులోతు వీరు నాయక్, కమటం శ్రీనివాస్, మంకాల కట్టమల్లు,మేకల సురేష్,కొమ్ము రాహుల్, దుబ్బాకుల వెంకన్న, కాసు సాయి, పందుల సంజీవ, పెండ్యాల రవి,సుధాకర్, బుర్ర కుమారస్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు

**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై.31, తరంగాలు**:హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇఎస్‌సిఎల్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, 13వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో మున్సిపల్ పాలనా విధానాలు, పట్టణాభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, పారదర్శక పరిపాలన, వివిధ అభివృద్ధి ప్రణాళికల సమర్థవంతమైన అమలు, అలాగే స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం తదితర కీలక అంశాలపై ప్రజాప్రతినిధులకు నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పించారు.?ఈ శిక్షణా కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ కౌన్సిలర్లు వేముల భారతి, తరాల వీరేష్ యాదవ్, బానోత్ విజయ, కానుకల సుభద్ర, వల్లందస్ ఉమా, పురం రాజమణి, బానోత్ అరుణ కుమారి, మేకల శారద, పాయిరాల శరత్, ఆగే రాము, దూడపాక కృష్ణ, రావుల వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పిల్లల ప్రాణాలతో చెలగాటం..



- పాఠశాల ప్రాంగణంలోనే కరెంటు స్తంభాలు..!
- చెట్లకు ఆనుకుంటున్న విద్యుత్ వైర్లు... ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రుల ఆందోళన
- వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈవో స్పందించాలని తల్లితండ్రుల వేడుకోలు

**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 31,తరంగాలు :**
విద్యార్థులు సురక్షిత వాతావరణంలో విద్యాభ్యాసం చేయాల్సిన పాఠశాల ప్రాంగణమే ప్రమాదాలకు నిలయంగా మారితే పరిస్థితి ఏమిటి...?అని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు .వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో ( ప్రస్తుతం శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ) పాఠశాల ఆవరణలోనే విద్యుత్ స్తంభాలు ఉండటం, వాటికి అనుసంధానమైన విద్యుత్ వైర్లు చెట్ల కొమ్మలకు ఆనుకుని ఉండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వర్షాకాలంలో గాలులు, వానల కారణంగా వైర్లు తెగిపడినా, విద్యుత్ లీకేజీ జరిగినా విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల ప్రాంగణంలో వందలాది మంది చిన్నారులు ప్రతిరోజూ సంచరిస్తుంటారు. భోజనం చేసిన తరువాత చేతులు కడుక్కోవడానికి,ఆటల సమయంలో పిల్లలు చెట్ల వద్దకు వెళ్లడం, విద్యుత్ స్తంభాల సమీపంలో తిరగడం సహజం. అదేవిధంగా పిల్లలు మరుగు దొడ్లను ఉపయోగించాలంటే పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు వాటిని ఆనుకుని ఉన్న విద్యుత్ వైర్ల మధ్యగా వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వర్షాకాలంలో విద్యుత్ లీకేజీ లేదా ఇతర ప్రమాదాలు జరిగితే అమాయక విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోకపోతే ఎప్పుడైనా ప్రమాదం సంభవించవచ్చు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని విద్యాశాఖ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ ఈ పాఠశాలలో అవి అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి ప్రమాదకర పరిస్థితులు తొలగించి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు..?

పాఠశాల ప్రాంగణంలో ఉన్న ప్రమాదకర పరిస్థితులపై యాజమాన్యం, విద్యుత్ శాఖ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తేలితే చట్టపరమైన బాధ్యత వారిపై పడే అవకాశం ఉంది. విద్యార్థుల భద్రతను నిర్ధారించడం పాఠశాల యాజమాన్యం ప్రాథమిక బాధ్యత కాగా, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను సురక్షితంగా నిర్వహించడం విద్యుత్ శాఖ బాధ్యతగా పేర్కొంటున్నారు.

### విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు..

ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. ప్రమాదకర పరిస్థితులు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, లోపాల సవరణకు గడువు ఇవ్వడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు వరకు చర్యలు తీసుకునే అధికారాలు సంబంధిత శాఖలకు ఉన్నాయి.అయితే అధికారులు మాత్రం ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని మండల కేంద్రంలో చర్చ కొనసాగుతుంది.ఇప్పటికైనా వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి వెంటనే స్పందించి సంబంధిత పాఠశాల యాజమాన్యంపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోని, పిల్లల ప్రాణాలకు భద్రత కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



### చర్యలు తీసుకోవాల్సింది ఎవరు..

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలి.విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, వైర్లను వెంటనే సురక్షిత ప్రాంతానికి మార్చాలి లేదా రక్షణ చర్యలు చేపట్టాలి.అయితే పిల్లల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పరిస్థితిని అధికారులు గుర్తించి చర్యలు తీసుకుంటారా...? లేక ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా...? అనేది వేచి చూడాల్సి ఉంది.

# ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



- బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ ప్రతినిధి, జులై 31,తరంగాలు:**  రాజకీయ నాయకుడిగా, ప్రజా పక్షపాతిగా తెలంగాణ,నర్సంపేట ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం వారి స్వగ్రామం నల్లబెల్లిలో సుదర్శన్ రెడ్డి భౌతిక దేహానికి మంత్రి సీతక్క,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,మాజీ మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు.ప్రజా జీవితంలో సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని,ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేసిన నాయకుడిగా పేరు నిలిచిపోతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని పేర్కొన్నారు.ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసిన సుదర్శన్ రెడ్డి అకాల మరణం బాధాకరమని,వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా బోనాల వేడుకలు

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జూలై.31,తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సంతోష్ నగర్ కాలనీలో బోనాల పండుగ వేడుకలు శుక్రవారం కన్నులపండువగా సాగాయి. స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను తలపై ఎత్తుకుని, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ఊరి ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ భధ్య, శ్రీరామ్ కిరణ్, డాక్టర్ యాకాంతం, బానోతు కిషన్, రమేష్, మనోజ్ లతో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బోనాలు మరియు తీజ్ సంబరాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.



## వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డా. బి. రాజారెడ్డి బాధ్యతల స్వీకరణ






వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డా. బి. రాజారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు అందజేసి, జిల్లా వైద్య ఆరోగ్య సేవల పురోగతిపై సంక్షిప్తంగా చర్చించారు.తదనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, శాఖాధిపతులు మరియు కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ తమ విధులను సకాలంలో నిర్వర్తించాలని, ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు.అలాగే జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించి,వాటి లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు డా. బి. రాజారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. రాజమౌళి, డా. సాజిదా, డా. ఇక్తిదార్ అహ్మద్, డా. అరుణ్ జోషి, డా. అఖిల్, డీఎంఒ రజనీ, సూపరింటెండెంట్ అనిల్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డీపీఎంఒ అనుపమ, డీపీఓ అర్చన, ఫార్మసిస్ట్ సుదర్శన్ గౌడ్, హెచ్ఇఓ సదానందంతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు





**వరంగల్ ప్రతినిధి , జూలై 31, తరంగాలు** : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సంపేట ఆర్డీవో ఉమారాణి నల్లబెల్లి లో నిర్వహించే అంతిమ సంస్కారానికి హాజరై నివాళులర్పించారు.అంతిమయాత్రలో ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య గౌరవ వందనం నిర్వహించారు.అంతిమ యాత్ర లో ప్రజా ప్రతినిధులు ,జిల్లా అధికారులు,కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అంతిమ నివాళులర్పించారు.

## ప్రపంచకప్‌కు భువనేశ్వర్‌ను తీసుకోవాలి

**టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**

2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా మాజీ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ తన ప్రతిపాదిత భారత జట్టును ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ టోర్నీకి రిషభ్ పంత్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ఆటగాళ్లు అవసరం లేదని చెప్పిన అశ్విన్.. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. అయితే 2022 జనవరిలో భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరి వన్డే మ్యాచ్ ఆడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో భువనేశ్వర్ కుమార్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 28 వికెట్లతో సత్తా చాటి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2027 జట్టు గురించి మాట్లాడిన అశ్విన్.. సౌతాఫ్రికా కండిషన్స్‌కు భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుందని అభిప్రాయపడ్డాడు.వెంటనే భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకొని మెగా టోర్నీకి సిద్ధం చేయాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అశ్విన్ కోరాడు. దేశవాళీ క్రికెట్ టోర్నీలు ఆడి భువనేశ్వర్ కుమార్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అతనికి సలహా ఇచ్చాడు. 'సౌతాఫ్రికా కండిషన్స్‌లో భువనేశ్వర్ కుమార్ వంటి బౌలర్ టీమిండియాకు అవసరం. అతని అనుభవం జట్టుకు కలిసొస్తుంది.

# ఖాకీ ముసుగులో కీచకుడు

- **సోషల్ మీడియా ముసుగులో ఎస్ఐ దారుణాలు**
- **మహిళలను నమ్మించి లైంగిక వేధింపులు..**

**పరారీలో తిరిగి చివరకు అరెస్ట్**

- **నిజామాబాద్‌లో అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసులు**

**14 రోజుల రిమాండ్హనుమకొండ ప్రతినిధి , జూలై 31, తరంగాలు** : ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారే సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని మహిళలను నమ్మించి లైంగిక వేధింపులు, బెదిరింపులు, డబ్బుల వసూళ్లకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ కదిరే శ్రీకాంత్‌ను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, 2014 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ కదిరే శ్రీకాంత్ సోషల్ మీడియా వేదికగా మహిళలతో పరిచయాలు పెంచుకుని, తాను పోలీసు అధికారినని నమ్మించి వారికి దగ్గరవుతున్నాడు. అనంతరం వారి వ్యక్తిగత పరిస్థితులను ఆసరాగా చేసుకొని లైంగిక వేధింపులకు పాల్పడినట్లు విచారణలో



సుబేదారి సీఐ రంజిత్ కుమార్

తేలింది.2025లో ఫేస్‌బుక్ ద్వారా ఓ మహిళతో పరిచయం ఏర్పరచుకున్న నిందితుడు, ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం పలు సందర్భాల్లో బలవంతంగా శారీరక సంబంధాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని వ్యక్తిగత ఫోటోల పేరుతో బెదిరించడం,వీడియో కాల్స్ ద్వారా అసభ్యంగా వేధించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలకు కూడా పాల్పడినట్లు వెల్లడైంది.బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అరెస్టు తప్పించుకునేందుకు నిందితుడు గోవా, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో తలదాచుకుంటూ తిరిగాడు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు సిమ్ కార్డులను ధ్వంసం చేసి, కేవలం వై-ఫై ద్వారానే కమ్యూనికేషన్ కొనసాగించినట్లు విచారణలో గుర్తించారు.సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో నిందితుడి ఆచూకీని గుర్తించిన పోలీసులు నిజామాబాద్‌లో అదుపులోకి తీసుకుని హనుమకొండకు తరలించారు. కోర్టులో హాజరుపరచగా, హనుమకొండ జిల్లా మూడవ అదనపు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.పోలీసుల విచారణలో, ఇదివరకు కూడా హైదరాబాద్‌కు చెందిన మరో యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా దోపిడీ చేసిన కేసులో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదైన విషయం వెలుగులోకి వచ్చింది.మహిళలకు పోలీసుల సూచన: సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకునే విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ సూచించారు.

# మున్సిపల్ పాలనపై వార్డు సభ్యులకు శిక్షణ





- **హైదరాబాద్‌లో మున్సిపల్ వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ**
- **ప్రజాసేవే లక్ష్యం..పరిపాలనా నైపుణ్యాల పెంపునకు ఓరియంటేషన్**
- **వర్ధన్నపేట అభివృద్ధికి శిక్షణలో నేర్చుకున్న అంశాలు వినియోగిస్తాం**
- **మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**

**హైదరాబాద్,జులై 31,తరంగాలు** : రాష్ట్రంలోని మున్సిపల్ కౌన్సిల్ వార్డు సభ్యుల పరిపాలనా నైపుణ్యాలు, ప్రజాసేవలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో సీడీఎంఏ తెలంగాణ ఆధ్వర్యంలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ సహకారంతో హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణితో పాటు మున్సిపల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పాలనలో వార్డు సభ్యుల బాధ్యతలు, పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ, ప్రజా భాగస్వామ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ఆర్థిక నిర్వహణ, సుస్థిర పట్టణాభివృద్ధి వంటి కీలక అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణ ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని వర్ధన్నపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు వినియోగిస్తామని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి-రాజేందర్ , వార్డు కౌన్సిలర్లు నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, తుమ్మల అరుణ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా శకటాలు,స్టాల్స్ ఉండాలి
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ ప్రతినిధి : జులై 31,తరంగాలు : రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఏర్పాట్లపై శాఖలవారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లపై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జిల్లా అదనపు కలెక్టర్ రవి,ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో సేవలందించిన సైదుల్ రెడ్డికి ఘన వీడ్కోలు

- పంచాయతీరాజ్ ఈఈ సైదుల్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి , జూలై 31, తరంగాలు :** హనుమకొండ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) సైదుల్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ సేవల నుంచి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని సైదుల్ రెడ్డి, ఆయన సతీమణి అనసూర్య దంపతులను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో సైదుల్ రెడ్డి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి శాఖ అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సహచరులు సైదుల్ రెడ్డిని ఘనంగా సన్మానించి, ఆయనకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ భావి జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సీపీ



**వరంగల్ ప్రతినిధి, జులై 31,తరంగాలు :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులు ఎస్. ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏ ఎస్. ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగం లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్బంగా పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశిస్తూ పోలీస్ అధికారులు తమ విధుల్లో రాణించడానికి తమ వంతు పూర్తి సహకారాన్ని అందించిన కుటుంబ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రస్తుత రోజుల్లో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడంతో నేడు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని. పదవి విరమణ చేసిన అధికారులు తప్పనిసరిగా ఏదో ఒక వ్యాపాకాన్ని ఎంచుకోవాలని, ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పాల్గొన్నారు.

# వరంగల్ న్యాయ మౌలిక వసతులపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**న్యూఢిల్లీ, జులై 31,తరంగాలు :** వరంగల్ జిల్లాలో న్యాయ మౌలిక వసతుల అభివృద్ధి, ఈ-కోర్టుల విస్తరణ,కోర్టు భవనాల నిర్మాణం, డిజిటల్ న్యాయ సేవల పురోగతిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, పూర్తయిన ప్రాజెక్టులు, అమలులో ఉన్న పనులు, ఈ-కోర్టుల అభివృద్ధి చర్యలపై స్పష్టమైన వివరాలను కోరారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జిల్లా, సబ్‌ఆర్డినేట్ కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి పై రాష్ట్రాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం 1993-94 నుంచి ప్రత్యేక కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణకు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ. 11.16 కోట్ల నిధులు విడుదల చేసి వినియోగించినట్లు కేంద్రం వెల్లడించింది. 2024-25లో రూ. 1.96 కోట్లు, 2025-26లో రూ. 9.20 కోట్లు విడుదల కాగా, 2026-27 సంవత్సరానికి రూ. 15.79 కోట్ల మదర్ శాంక్షన్ మంజూరు చేసినట్లు తెలిపింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందుబాటులోకి రావాలంటే ఆధునిక సాంకేతికతతో పాటు మెరుగైన మౌలిక వసతులు అవసరమని అన్నారు. ఈ-కోర్టుల ఫేజ్-3 కింద జిల్లాకు నిధులు మంజూరు చేసి డిజిటల్ సేవలను విస్తరించడం, ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలు కల్పించడం వల్ల న్యాయ సేవలు మరింత ప్రజలకు చేరువవుతాయని చెప్పారు. జిల్లాలో కోర్టుల ఆధునికీకరణ, సాంకేతిక సదుపాయాల విస్తరణతో పాటు భవిష్యత్తులో అవసరమైన చోట కొత్త న్యాయ మౌలిక వసతుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## 23 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్..

**జింబాబ్వే,, నమీబియా పాటు సంయుక్తంగా ఆతిథ్యం**

వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీకి సంబంధించిన 12 వేదికల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) అధికా రికంగా ప్రకటించింది. 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీకి సౌతాఫ్రికాతో పాటు జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ వన్డే సిరీస్‌లో మొత్తం 57 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ 57 మ్యాచ్‌లు 12 వేదికల్లో జరగనున్నాయి. ఇందులో సౌతాఫ్రికాలో 8 వేదికలు, జింబాబ్వేలో 3, నమీబియాలో ఒక వేదికను ఐసీసీ ఖరారు చేసింది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం పూర్తిగా కొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా సూపర్ సిరీస్, సూపర్ 7 వంటి రౌండ్లను చేర్చారు. అంతర్జాతీయ వన్డేల్లో 12 నుంచి 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సూపర్ సిరీస్ క్వాలిఫయర్స్‌లో ఆడుతాయి. ఇందులో గెలిచిన ఒక జట్టు మాత్రమే ప్రపంచకప్ లీగ్ దశకు అర్హత సాధిస్తుంది. ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు.

## శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా

- ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన బుమ్రా
- ఆగస్టు 15న టెస్టు సిరీస్ ప్రారంభం





భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకున్నాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడు. భారత్, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఆగస్టు 23న జరగనుంది. అంతకుముందు జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి. శ్రీలంక పర్యటనకు భారత టెస్ట్ జట్టులో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేశారు. కానీ ఇప్పుడు వైద్య బృందం అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో జరిగిన తప్పనిసరి ఫిట్‌నెస్ పరీక్షలో జస్ప్రీత్ బుమ్రా విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తగిలిన గాయం నుంచి జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నాడు. అందువల్ల జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లోనూ భారత పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించనున్నాడు. ఈ గాయం కారణంగా లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు బుమ్రా దూరమయ్యాడు. భారత జట్టు ఇప్పటికే గాయాల సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో బుమ్రా రీ-ఎంట్రీ ఇచ్చాడు. బుమ్రా రాక బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రచారంలో భారత్ అవకాశాలను పటిష్టం చేస్తుంది.

శ్రీలంక పర్యటనకు భారత జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), దేవదత్ పడిక్కల్, సాయి సుదర్శన్ (ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి), ధృవ్ జురేల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, సరాంశ్ జైన్.

# కామన్వెల్త్ గేమ్స్‌లో మెరిసిన సీమా కళీరామన్

- మహిళల డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకం
- భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం




గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో మహిళల డిస్కస్ త్రో విభాగంలో సీమా కాంస్య పతకం సాధించి, భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ బాస్కెట్‌బాల్, జావెలిన్ త్రో క్రీడాకారుడి కుమార్తె అయిన ఈ 27 ఏళ్ల అథ్లెట్, కామన్వెల్త్ వేదికపై అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలిచారు. ఈ టోర్నీలో భారత్‌కు అథ్లెటిక్స్‌లో లభించిన నాలుగో పతకం ఇది. ఈ పోటీలో సీమా ప్రయాణం సులువుగా ఏమీ సాగలేదు. మొత్తం ఆరు ప్రయత్నాల్లో పలుమార్లు డిస్కస్ పక్కనే ఉన్న నెట్‌కు తగలడంతో నాలుగు త్రోలు ఫౌల్ అయ్యాయి. అయినప్పటికీ, ఒత్తిడికి లోనుకాకుండా కేవలం రెండు చెల్లుబాటు అయ్యే త్రోలతోనే తన నిలకడను చాటుకుని, కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. క్రీడా రంగంలో సాధారణంగా పెళ్లి, ప్రసూతి తర్వాత మహిళా అథ్లెట్ల కెరీర్ ముగుస్తుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ సీమా విషయంలో 'మాతాత్వం' ఒక అడ్డంకిగా కాకుండా, ఆమె కెరీర్‌ను సరికొత్త మలుపు తిప్పిన అంశంగా మారింది. 2022లో ఆమె కుమారుడు రుద్ర జన్మించకముందు సీమా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 48.08 మీటర్లుగా ఉండేది. ప్రసూతి విరామం తర్వాత 11 నెలల పాటు క్రీడలకు దూరంగా ఉన్న ఆమె, 2024లో బలమైన పునరాగమనం చేసి తన మార్కును 57.19 మీటర్లకు మెరుగుపరుచుకున్నారు. ఈ ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 59.73 మీటర్ల దూరానికి డిస్కస్ విసిరి కెరీర్ బెస్ట్ రికార్డును నమోదు చేశారు.మె భర్త, కోచ్ రవీందర్ కళీరామన్ కూడా జాతీయస్థాయి (యు-18, యు-20) డిస్కస్ త్రో ఛాంపియన్ కావడం విశేషం. ఆయన శిక్షణలోనే సీమా శిక్షణ పొందుతున్నారు. ఒకవైపు క్రీడల్లో రాణిస్తూనే, భివానీలోని చౌదరి బన్సీలాల్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. సీమా కామన్వెల్త్ పతక ప్రయాణం అనేక ఆటంకాలతో సాగింది. తీవ్రమైన మోకాళ్ల గాయం కారణంగా ఆమె దాదాపు మూడు సంవత్సరాలకు పైగా క్రీడలకు దూరమయ్యారు. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న వేళ, పట్టుదలతో పునరావాసం పొంది, మళ్లీ జాతీయ స్థాయిలో వెలుగులోకి వచ్చారు. 2025 జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన సీమా, ఆ తర్వాత జాతీయ టైటిల్‌తో పాటు 2026 సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ విజయాల పరంపర ఆమెను 2026 ఆసియా గేమ్స్ మరియు కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక అయ్యేలా చేసింది. గాయం నుంచి కోలుకుని, అమ్మగా మారి, పరిశోధకురాలిగా కొనసాగుతూ అంతర్జాతీయ పతకాన్ని ముద్దాడిన సీమా కళీరామన్ విజయం.. కష్టాల్లోనే ఛాంపియన్లు తయారవుతారని మరోసారి నిరూపించింది.

## భారత్‌కు తొలిసారి విచ్చేస్తున్న బ్రెజిల్..

**కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్..!**

సాకర్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఊహించినట్టుగానే బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు భారత పర్యటన ఖరారైంది. ఆ దేశ సీనియర్ టీమ్ మొట్టమొదటిసారి ఇండియాకు రానుంది. ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే కోల్‌కతావాసులను అలరించేందుకు సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది బ్రెజిల్ జట్టు. అక్టోబర్‌లో బ్లూ టైగర్స్‌తో ఈ మ్యాచ్ విషయాన్ని శుక్రవారం బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య (జదీఫ్) అధికారికంగా వెల్లడించింది. ఫిఫా వరల్డ్‌కప్ జోష్ ముగిసినా.. భారత్‌లో మళ్లీ ఫుట్‌బాల్ సందడి మొదలవ్వనుంది. మేటి జట్లలో ఒకటైన బ్రెజిల్ అక్టోబర్‌లో ఇండియాకు వస్తోంది. భారత జట్టుతో మ్యాచ్ కోసం ఆ దేశ సీనియర్ జట్టు రావడం ఖరారైందని బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య(జదీఫ్) వెల్లడించింది. ఫుట్‌బాల్ అంటే పడిచచ్చే జనమున్న కోల్‌కతాలో అక్టోబర్ 3వ తేదీన బ్లూ టైగర్స్‌ను బ్రెజిల్ ఢీకొట్టనుంది. 'ది గోట్ ఇండియా టూర్' పర్యటనలో లియోనల్ మెస్సీ (రాఙశీఅవశ్రీ వీవంంఙ) బృందం అభిమానులతో మమేకమైన సాల్ట్ లేక్ మైదానంలో ఈ మ్యాచ్ జరుగనుంది.'బ్రెజిల్ జాతీయ జట్టు షెడ్యూల్ కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో ఫ్రెండ్లీ మ్యాచ్ అనంతరం మా తర్వాతి అడుగు భారత్‌లో. మా ఫుట్‌బాల్ చరిత్రలో అదొక మరపురాని అధ్యాయం కానుంది. అక్టోబర్ 3వ తేదీన భారత గడ్డపై బ్రెజిల్ టీమ్ మొట్టమొదటి మ్యాచ్ ఆడనుంది. ఇందుకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం వేదిక కానుంది. ఏళ్ల తరబడి బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుకు భారీగా అభిమా నులున్న కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడడం చాలా ప్రత్యేకం కానుంది. ఈ పర్యటన కోసం మేము ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం. మిమ్మల్ని కోల్‌కతాలో కలుస్తాం' అని సీబీఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది.